క్లుప్తంగా

ఓటరు నమోదుకు హెల్ప్‌లైన్ సెంటర్



అవగాహన కల్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

హుజూరాబాద్: పట్టణంలోని మామిళ్లవాడలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు, సవరణలకు హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, ఓటుహక్కు ఆవశ్యకత గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఫ్తిషాకిరుద్దీన్, అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ గఫార్, కోఆప్షన్ మాజీ మెంబెర్ ఇమ్రాన్, వార్డు కౌన్సిలర్ యాద గిరినాయక్, తదితరులు ఉన్నారు.

రంగాపూర్‌లో స్వచ్ఛతాహీ సేవా



ర్యాలీలో జీపీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రంగాపూర్‌లో ఆదివారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని పోచమ్మతల్లి దేవాలయం సమీపంలో శ్రమదానం చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ బింగి కరుణాకర్, ఎంపీడీవో జయశ్రీ, పంచాయతీ కార్యదర్శి శ్రీవిద్య, నాయకులు చీకటి రాజు, బండి రవి, మెరుగు అనిల్, కుంట తిరుపతిరెడ్డి, కుంట సంజీవరెడ్డి, మహిళా సంఘ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందిస్తున్న నరేందర్‌రెడ్డి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన అలువాల తార అనారోగ్యంతో మృతి చెందగ, వెంకటేశం ఇంటి నుంచి ఎటో వెళ్లిపోవడంతో ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు ఎడవెల్లి నరేందర్‌రెడ్డి ఆదివారం రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కొలిపాక మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొలిపాక మల్లేశం పలువురు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు



నిత్యావసర వస్తువులు అందిస్తున్న సభ్యులు

గంగాధర: మండలంలోని ఆచంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, ఖర్చులకు నగదు అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సభ్యులు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 137/ఏ సభ్యులు ఎలగందుల శ్రీనివాస్, కోలా అన్నారెడ్డి, డిస్ట్రిక్ట్ గవర్నర్ గాలిపల్లె నాగేశ్వర్, అలయన్స్ క్లబ్ ఆఫ్ మహాశక్తి క్లబ్ అధ్యక్షులు రేణుక, సంజన, నజియా, డ్యానీ పాల్గొన్నారు.

ప్రధాని జన్మదిన వేడుకలు

గన్నేరువరం: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండి తిరుపతి, మునిగంటి సత్తయ్య, జీగురు సంజీవ్, తాళ్లపల్లి పర్శరాం, బుర్ర సత్యనారాయణ, సోషల్ మీడియా మండల కన్వీనర్ మచ్చ మురళీకృష్ణ, కొమ్మెర రాజు, వీరయ్య, సంపత్, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

ఇల్లందకుంట: ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.

జీపీ కార్యదర్శికి నివాళి

గంగాధర: మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ చొప్పదండిలో ఆదివారం టిప్పర్ ఢీ కొనడంతో మృతి చెందాడు. కార్యదర్శి అకాల మృతిపట్ల సర్పంచ్ జోగు లక్ష్మీరాజం, ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా, ఎంపీవో జనార్ధన్‌రెడ్డి, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సంతాపం వ్యక్తం చేశారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కరీంనగర్ ఆసుపత్రిలో నివాళి అర్పించారు.

ఘనంగా సమైక్యతా దినోత్సవం



గంగాధర: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



రామడుగు: జెండావందనం చేస్తున్న ఎంపీపీ కవిత

గంగాధర: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సం సందర్భంగా ఆదివారం మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో జాతీయ జెండా ఎగురవేశారు. మూడు వైద్య కళాశాలలున్న తెలంగాణలో 33 జిల్లాల్లో వైద్యశాలలు ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్రానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక జాతీయ జెండా ఆవిష్కరించారు.

హుజూరాబాద్‌రూరల్: ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ రాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచులు జాతీయ జెండా ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధి, మండలంలో తహసీల్దార్ రజని, ఎంపీడీవో కల్పన, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి గూగులోతు రెడ్డినాయక్ జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, అధికారలు పాల్గొన్నారు.

చొప్పదండి: మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మండల పరిషత్‌లో ఎంపీపీ చిలుక రవీందర్, మార్కెట్ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి జెండాలు ఎగురవేశారు. వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: ఎంపీపీ కలిగేటి కవిత, తహసీల్దార్ భాస్కర్, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపీడీవో భాస్కర్‌రావు, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లింగాల మల్లారెడ్డి ఆధ్వర్యంలో సమైక్యత దినోత్సవం నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీవో నర్సింహారెడ్డి, ఎంపీటీసీ బొడ్డు పుష్పలత, నాయకులు బొడ్డు సునీల్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్త వినీత, తహసీల్దార్ నరేందర్, చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. బీఆర్ఎస్ కార్యాలయం ఎదుట పార్టీ మండల అధ్యక్షుడు అంజయ్య, ఇందుర్తిలో సర్పంచ్ అందె స్వరూపస్వామి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం వేడుకలకు హాజరైన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ఎం. నర్సయ్య, మండలపరిషత్ సూపరింటండెంట్ ఖాజామొయినొద్దీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సైదాపూర్: జెండా వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సైదాపూర్: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జెండా ఆవిష్కరించారు.

బాధ్యతలు స్వీకరణ



ఎంపీడీఓను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ఇల్లందకుంట: ఇల్లందకుంట ఎంపీడీఓగా టి.శంకర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో భూపాలపల్లి జిల్లా పలిమల మండల ఎంపీడీఓగా విధులు నిర్వర్తించారు. ఈసందర్భంగా ఎంపీపీ పావనివెంకటేశ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోటపోతుల ఐలయ్యగౌడ్, ఎంపీటీసీలు ఎక్కటి సంజీవరెడ్డి, ఓదెలు, సిబ్బంది ఎంపీడీఓకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ... మండలంలోని సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానన్నారు. అన్నివర్గాల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎం డీ.లాల్ సిబ్బంది పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

జమ్మికుంట: మండలంలోని విలాసాగర్ గ్రామంలో హైమాస్ట్ లైట్లను సర్పంచ్ పింగిలి రమాదేవి ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పాటు పడుతుందన్నారు. ఎంపీటీసీ స్పెషల్ గ్రాంట్ రూ. మూడు లక్షలతో గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోట కవితాలక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి



చొప్పదండి: విగ్రహాలను పంపిణీ చేస్తున్న నీరజ



హుజూరాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

చొప్పదండి: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మట్టి వినాయక ప్రతిమలను మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, ఎంపీపీ రవీందర్ పంపిణీ చేశారు. మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతిలను ప్రతిష్ఠించి పూజించాలన్నారు. కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని వెలిచాలలో ప్రధాని మోదీ జన్మదినం పురస్కరించుకొని బీజేపీ నాయకులు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు కోరారు. మండల కేంద్రంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి. వినోద్‌కుమార్ అందజేసిన విగ్రహాలను పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ కిష్టారెడ్డి, సర్పంచ్ ప్రమీల, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, రామడుగు సింగిల్ విండో వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండలకేంద్రం, గునుకులకొండాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విగ్రహాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ మట్టి వినాయక విగ్రహాలను పంపించారని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకన్న, ఎంపీటీసీ, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, బూర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండల కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పంపిణీ చేసారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. తాడికల్‌లో టగ్‌ఆఫ్‌వార్, క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో సుడాచైర్మన్ జీవీరావు, జెడ్పీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, సర్పంచ్ సుజాత, ఎంపీటీసి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ పాల్గొన్నారు.

కులవృత్తులకు అండగా ప్రభుత్వం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి



కౌశిక్‌రెడ్డిని సత్కరిస్తున్న సంఘం నాయకులు

జమ్మికుంట: బీసీల సంక్షేమమే లక్ష్యంగా, కులవృత్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి భవనంలో స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ యజ్ఞం మహోత్సవంలో భాగంగా హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... సృష్టిలో విశ్వకర్మలది ప్రత్యేక స్థానమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, దేశిని కోటి, కౌన్సిలర్ గాజుల భాస్కర్, స్వర్ణకారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

నియామకం



ఉత్తర్వులు అందుకుంటున్న నవీన్

హుజూరాబాద్: మండలంలోని సిర్సపల్లికి చెందిన ఆకునూరి నవీన్‌ను బీఆర్ఎస్ హుజూరాబాద్ మండల కార్యదర్శిగా, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఆకునూరి మధు, యూత్ కార్యదర్శిగా తునికి రమేశ్‌ను నియమిస్తూ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య ఆదివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, ఎంపీపీ, జెడ్పీటీసీ, సింగిల్ విండో అధ్యక్షులకు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ రమణారెడ్డి, సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి



జమ్మికుంటలో జాతీయ జెండా ఎగురవేసిన బీజేపీ నాయకులు

జమ్మికుంట: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు డిమాండ్ చేశారు. పట్టణంలో విమోచన దినోత్సవం పురస్కరించుకొని పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేశ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విమోచన దినోత్సవం నిర్వహించారు.

గన్నేరువరం: బీజేపీ మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విమోచన దినోత్సవం నిర్వహించారు.

మానకొండూర్: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

హుజూరాబాద్‌రూరల్: మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల్లో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

హుజూరాబాద్: డీసీఎంఎస్ కాంప్లెక్స్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. అంబేడ్కర్ చౌక్ సమీపంలో తెలంగాణ విమోచన దినోత్సవానికి బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు.

సైదాపూర్: మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు.

దివ్యాంగుల మండల కమిటీ



రామడుగు: రామడుగు మండల దివ్యాంగుల కమిటీ అధ్యక్షుడిగా మద్రి కుమార్, మహిళా అధ్యక్షురాలిగా పొన్నం మమతను సంఘం సభ్యులు ఆదివారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బత్తిని అంజయ్య, రాగుల శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా పొన్నం శ్రీనివాస్, కోశాధికారిగా చిమ్మల్ల శ్రీనివాస్, కార్యదర్శిగా మాడిశెట్టి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శుడిగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా పొన్నం సంతోష్, జనార్దన్‌ను సభ్యులు ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం



ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లి గ్రామంలో శ్రీగట్టు మల్లికార్జున ఒగ్గు పూజారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సదానందం, ఉపాధ్యక్షుడిగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, కోశాధికారిగా సదానందం, మహంకాళి శ్రీధర్‌ను సంఘం సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భూస అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



గంగాధర: వేడుకల్లో విశ్వకర్మలు



చిగురుమామిడి: ఊరేగింపు చేస్తున్న విశ్వకర్మలు

చొప్పదండి: పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం, ఆలయ ఆవరణలోని సత్యనారాయణస్వామి, హనుమాన్ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గొల్లపల్లి శంకరయ్య, శ్రీనివాస్, శ్రవణ్‌కుమార్, కొత్తపల్లి శ్రీనివాస్, గోవులకొండ శ్రీనివాస్, ప్రదీప్, అంజిబాబు, తాడూరి రామక్రిష్ణ, శివక్రిష్ణ, గొల్లపల్లి తిరుపతి, కట్ట సత్యం, వేణు, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని విశ్వబ్రాహ్మణులు ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో శ్రీవిరాట్ విశ్వకర్మ భగవానుడి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం మధురానగర్ చౌరస్తాలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో పూజలు చేశారు. విశ్వబ్రాహ్మణ ఐక్యసంఘం నాయకులు పాములపర్తి రవీందర్, ఎర్రోజు ప్రసాద్, కొత్తపల్లి సత్యనారాయణ, వివిధ గ్రామాలకు చెందిన విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: చిగురుమామిడి, ఇందుర్తి గ్రామాల్లో విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటాలతో ఊరేగింపు, విశ్వకర్మ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో విశ్వకర్మ ధ్వజారోహణ కార్యక్రమం, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో విశ్వకర్మ మండలశాఖ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సదాచారి, జిల్లా నాయకులు సత్యనారాయణ, గ్రామశాఖల అధ్యక్షులు సదాచారి, విష్ణుమాచారి, సాంబమూర్తి, సత్తయ్య, శంకరాచారి, వెంకటయ్య, నాయకులు వెంకటరమణ, తిరుపతి, చిరంజీవి, సూర్యప్రకాశ్, మల్లేశం, కుమారస్వామి, శ్రీనివాస్, సుధాకర్ పలువురు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ ర్యాలీ



ర్యాలీగా వెళ్తున్న వైండింగ్ వర్కర్స్

మానకొండూర్: ఎలక్ట్రికల్ వైండింగ్ వర్కర్స్ సంక్షేమానికి కృషి చేసిన పార్టీకే రాబోయే ఎన్నికల్లో మద్దతిస్తామంటూ ఎలక్ట్రికల్ వైడింగ్ వర్కర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు కంది కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. మెకానిక్ సేవలను ఎమర్జెన్సీ సర్వీసుల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాల్లో వర్కర్లకు సంఘం భవనాలు నిర్మించాలని, చదువుకునే పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. ఎలక్ట్రీషన్ షాపులకు విద్యుత్‌బిల్లులో రాయితీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పవన్‌కుమార్, రవీందర్, గోవర్దన్, గోపాల్ గౌడ్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టును ఢీ కొట్టిన లారీ



తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్, కొత్తపల్లి గ్రామాల మధ్య ఆదివారం రాత్రి రాజీవ్ రహదారి కల్వర్టును లారీ ఢీ కొట్టింది. ప్రమాదంలో డ్రైవర్ మహేందర్ ఇరుక్కుపోయాడు. విషయం తెలుసుకున్న బ్లూకోల్ట్స్ పోలీసులు నరేశ్‌కుమార్, లక్ష్మణ్ స్థానికుల సహాయంతోను బయటకు తీశారు. అనంతరం అంబులెన్స్‌లో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. బల్లార్ష నుంచి హైదరాబాద్‌కు పేపర్ లోడ్‌తో వెళ్తున్న లారీని డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో కల్వర్టును ఢీకొట్టిందని ఏఎస్ఐ నజీమొద్దీన్ తెలిపారు.

స్వచ్ఛతలో తిమ్మాపూర్ ఆదర్శం



మాట్లాడుతున్న ఎంపీపీ వనితారెడ్డి

తిమ్మాపూర్: స్వచ్ఛత, పరిశుభ్రతలో తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ కేతిరెడ్డి వనితారెడ్డి అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. వీధుల్లో శ్రమదానం చేసి పిచ్చిమొక్కలు, చెత్త తొలగించారు. ఆలయాలు, వీక్లీ మార్కెట్ వద్ద శుభ్రం చేశారు. గ్రామస్తులకు స్వచ్ఛత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తిమ్మాపూర్‌కు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ – 2023 అవార్డు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలమ్మ రాజయ్య, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీవో కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మహేందర్‌రావు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

గ్రామాలను చల్లగా చూడాలి



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్: గ్రామాలు సుభిక్షంగా, చల్లగా ఉండడానికి గ్రామ దేవతలే కారణమని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని ముక్తపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ, మహాలక్ష్మి, బొడ్రాయి ప్రతిష్ఠాపన వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామదేవతల చల్లని చూపు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.